విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 21, జులై-2025 4 పేజీలు

ఘనంగా పాలిటెక్నిక్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-కావలి : డిబిఎస్ పాలిటెక్నిక్ కళాశాల ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దామిశెట్టి. బాల సురేష్ బాబు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల అనుబంధంగా పాలిటెక్నిక్ కళాశాల ఉండడం వల్ల ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. విద్యార్థి ప్రధమ సంవత్సరం నుండి ఒక లక్ష్యాన్ని ఏర్పరుచు కొని చదువు కొనసాగించాలని సూచించారు. ఆసక్తితోనే అన్ని విషయాలు నేర్చుకోగలం అని కళాశాల సెక్రెటరీ పేర్కొన్నారు.కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక ల్యాబ్‌లు అందుబాటలో ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి ల్యాబ్‌లు, లైబ్రరీ చక్కగా వినియోగించుకొని మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.వి.రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కళాశాల పని చేస్తున్నదని తెలిపారు.ఫై కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ దామిశెట్టి. మల్లికార్జున రావు, పరిపాలన అధికారి జి. రమేష్‌బాబు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపరకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరి కృషితో ఇంటింటికి టిడిపి విజయవంతం

- ఎంపీ వేమిరెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పాలన సాగిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. జులై 2న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సువరిపాలనలో తొలి అడుగుఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో 1లక్ష గడపలు పూర్తయిన సందర్భంగా ఆదివారం బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష గడపలు పూర్తి కావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థాయి నాయకుడి దగ్గరి నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు అందరి కష్టంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... నాయకులు, కార్యకర్తల సమన్వయంతో సమష్టి కృషితో డోర్ టు డోర్ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఏదైనా ఇబ్బందులు ఉంటే తప్పకుండా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావాలని, ఎవరూ అలగాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు. తాము అందుబాటులో ఉండి నాయకులు, కార్యకర్తల సమస్యలకు తప్పకుండా పరిష్కారం చూపుతామన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... జెండా మోసే కార్యకర్తలు, నాయకుల కష్టంతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 1 లక్ష గడపలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం అమలు చేశారని వివరించారు. బుచ్చి మండలంలో అత్యధికంగా 36 వేల ఇళ్లను పూర్తి చేసుకున్నామని చెప్పారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తమకు తెలుసని, వారికి తగిన గౌరవం తప్పకుండా ఉంటుందన్నారు. అలాగే కొత్తగా పార్టీలో చేరేవారితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎవరూ అలగడం వంటివి చేసి చులకన కావొద్దని వివరించారు. తమ కోసం పనిచేసే వారిని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ నాయకుల మధ్య సయోధ్యకు, కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకే కోఆర్డినేటర్లు పనిచేస్తున్నారన్నారు. కేడర్ అంతా నిత్యం ప్రజల్లో ఉండాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, కెవి శేష్యయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

అవినీతిపరులు నీతులు చెప్పడమా.? : సోమిరెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-ముత్తుకూరు : గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలకు పాల్ప డిందని వైసిపి నాయకులు నేడు నీతులు చెబుతున్నారని సర్వేపల్లి శాసనసభ్యులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చమత్కరించారు. శనివారం తొలి అడుగు సుపరిపాలనకార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండలంలోని డమ్మాయి పాలెం పంచాయతీలో జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయ కులు, అధినేత చేసిన లిక్కర్ స్కాం నేడు అంతర్జాతీయ స్థాయికి చేరింద న్నారు. అలాగే సర్వేపల్లి నియోజ కవర్గం అవినీతికి ఏది కాదు అనంతం అన్న సూత్రంతో వైసిపి నాయకులు దోచేసారని ఆయన తెలిపారు. డ్రైనేజీ కాలువలకు సైతం శిలాఫలకాలు వేసుకున్న చరిత్ర వైసీపీ నాయకులకి దక్కుతుందన్నారు. డ్రైనేజీ కాలువల నిర్మాణంలో అవినీతికి పాల్పడడం వల్ల డ్రైనేజీ కాలువలను నీళ్లలోకి వెళుతున్నాయని దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటని సరిచేయాల్సిన పరిస్థితి తమకు ఏర్పడిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఒక ఇంటిలో ఒక బిడ్డకు మాత్రమే ఆర్థిక సహాయం చేసిందని తమ ప్రభుత్వం ఆరు మంది పిల్లలు ఉన్న వారందరికీ తల్లికి వంద నం కింద ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున

2

ప్రజాసమస్యల పరిష్కారమే నాకర్తవ్యం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ల "సుపరి పాలన లో తొలిఅడుగు" కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారని ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇందుకూరు పేట మండలంలోని గంగ పట్నం, రాముడు పాళెం గ్రామాలను పర్యటించారు. ఇంటింటి కెళ్ళారు. ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ ప్రభుత్వ పథకాల అమలు తీరు గురిం చి ప్రజాభి ప్రాయం అడిగి తెలుసు కున్నారు. స్థానిక సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాముడు పాళెం గ్రామ ఎస్టీ కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సర్పంచి, అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని నిరక్షరాస్యులైన ఎస్సి, ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరారు. గతంలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చొరవతో గిరిజనులకు 450 ఆధార్ కార్డులు ఇప్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ స్థానిక నాయకులు, అధికారులు ఆధార్, రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి ఆధార్ ఇప్పించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. "సుపరిపాలన లో తొలిఅడుగు" కార్యక్రమం ద్వారా లక్ష ఇళ్లకు వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించిన కోవూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో

2

వైసిపి శ్రేణుల్లో ధైర్యం నింపిన పూజిత

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు : తోటపల్లి గూడూరు మండలంలోని నరుకురు కళ్యాణ మండపంలో శనివారం వైసిపి మండల నేతలతో కాకాని పూజిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని తెలిపారు.నాన్నలాగా మేమంతా మీకు అండగా ఉంటామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మా తండ్రి ప్రజాభిమానాన్ని సంపాదించారని తెలిపారు.దానిని ఓరలేకే జైల్లో పెట్టారని తెలిపారు. ఏ పదవి చేపట్టిన ప్రజల శ్రేయస్సు కోసమే పాటు పడ్డారని తెలిపారు. కష్టకాలంలో నాన్నని ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన మా కుటుంబానికి అండగా

2

మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు

కందుకూరు వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు : మిథున్ రెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్ట్‌లు చేస్తున్నారని కందుకూరు వైసీపీ ఇంఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం.కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి. వ్యక్తులను ముందుగానే టార్గెట్ చేసుకుని లేనిపోని ఆరోపణలతో పచ్చ మీడియాలో రాయిస్తారు. ఆ తర్వాత అతనే మాస్టర్ మైండ్ అంటూ చుట్టూ కథ అల్లుతారు. దానికి అనుగుణంగా కొంతమంది వద్ద భయపెట్టి స్టేట్మెంట్లు తీసుకుంటున్నారు.ఏమీ లేని కేసులో ఇప్పుడు అందర్నీ అరెస్టులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి భయపెట్టాలని చూస్తున్నారు.నిజాలు నిధానంగా బయటకు రాక మానదని ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు.

లిక్కర్ కుంభకోణంతోఎంపీ మిథున్‌రెడ్డికేం సంబంధం? :మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కూటమి ప్రభుత్వం లేని లిక్కర్ స్కాంలో కుట్రపూరితంగా ఎంపీ మిథున్‌రెడ్డిని ఇరికించి, అక్రమంగా అరెస్ట్ చేయించిందని మాజీ మంత్రిఅనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు.నెల్లూరులోని పార్టీకార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ జరగని కుంభకోణంలో ఆధారాలు ఎలా సృష్టించాలో అర్థం కాక సిట్ అధికారులే తలలు పట్టుకుంటున్నారన్నారు. ఒక పథకం ప్రకారం స్టేట్‌మెంట్ల ఆధారంగా ఈ లిక్కర్ స్కాంను టీవీ సీరియల్ మాదిరిగా అలుకుంటూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో వైసీపీని అడ్డుకోవాలని అనుకోవడం చంద్రబాబు, లోకేష్‌ల తెలివితక్కువ తనమ అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..ఏడాది పాలనతోనే వచ్చిన ప్రజా వ్యతి రేకతతో కూటమి ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయిపోతోంది. ప్రజా సమస్యలపై మాజీ సీఎం వైయస్ జగన్ చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి వస్తున్న

2

అవినీతిపరులు నీతులు చెప్పడమా.? : సోమిరెడ్డి సూటి ప్రశ్న

(మొదటి పేజీ తరువాయి)

వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే పింఛన్ కూడా ప్రారంభించింది తెలుగుదేశం ప్రభుత్వం అని అలాగే దానిని ?4,000 వరకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు పడాల నర్సారెడ్డి, సన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, కోటేశ్వరరావు, దిలీప్, నరసయ్య, మునుకు రవికుమార్ రెడ్డి, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ములుగు మురళీధర్ రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, పబ్బారెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చందు, కొత్తపల్లి రమేష్ కుమార్, అలి ముత్తు, రామచంద్ర రెడ్డి, నాగార్జున , అక్కయ్య గారు ఏడుకొండలు, షఫీ ఉల్లా, సుంకర శ్రీనివాసులు, మామిడాల శ్రీనివాసులు, రాగల శివకృష్ణ, బాలసుబ్రమణ్యం, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే నాకర్తవ్యం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ హొదాలలో వున్న పార్టీ శ్రేణులది కీలక పాత్ర అని తనకు అండగా నిలుస్తున్న టిడిపి నాయ కులు,కార్యకర్తలను ఆమె అభినందించారు. కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించడంలో ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తుందని పాత ఇళ్ల మరమ్మత్తులతో పాటు త్వరలోనే కొత్త ఇళ్ళు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ లోఇప్పటికే 80 శాతం అమలు చేశామన్నారు. గతంలో గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో 10 వేలు యిస్తుంటే కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు 20 వేలు యిచ్చి ఆదుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 న అమలు చేయనున్న మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి, బండ్ల మల్లికార్జున, ఉదయ్ స్థానిక నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వైసిపి శ్రేణుల్లో ధైర్యం నింపిన పూజిత

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కార్యకర్తలకు, జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత ,విష్ణువర్ధన్ రెడ్డి,మన్నెం చిరంజీవి, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, ఉప్పల శంకరయ్య గౌడ్, దువ్వూరు గంగాధర్ రెడ్డి, స్థానిక కార్యకర్తలు,నేతలు పాల్గొన్నారు.

లిక్కర్ కుంభకోణంతోఎంపీ మిథున్‌రెడ్డికేం సంబంధం? :మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

(మొదటి పేజీ తరువాయి)

అపూర్వ ప్రజాదరణను చూసి కూటమి నాయకులు ఓర్వలేకపోతున్నారు. అందుకే మాజీ మంత్రి వైయస్ జగన్‌కి అండగా ఉంటున్నారనే కారణంతో జరగని లిక్కర్ కుంభకోణాన్ని సృష్టించి వైసీపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లకు పంపుతున్నారు. కక్షపూరిత రాజకీయాలతో అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన తాత్కాలికంగా ఆనందం పొందొచ్చేమో గానీ వైయస్సార్‌సీపీ పోరాటాలను అడ్డుకోలేరు. అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన వైసీపీ భయపడిపోతుందని అనుకోవడం కన్నా అవివేకం ఉండదు. అధికారం చేతిలో ఉంది కదా అని వైయస్ జగన్ పర్యటనలకు రాకుండా హెలిప్యాడ్ పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకుంటూరు. అంతకుమించి ప్రజా సమస్యలపై ఆయన గళం విప్పకుండా ఆపలేరని గుర్తుంచుకోవాలి. రాబోయే రోజుల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చట్టవిరుద్ధంగా వ్యవహరించు వారంతా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు అని అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.

కోవూరుపల్లిలో పోలేరమ్మకు పొంగళ్ళు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలంలోని కోవూరుపల్లిలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మతల్లికి ఆదివారం నాటకరాని సీనయ్య కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి పలుపూజా కార్య క్రమాలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని వారందరికీ మధ్యాహ్నం అన్నసం తర్పణచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయస్తపథి పగడాల సురేంద్ర, నాటకరాని రంగయ్య, నాటక రామకృష్ణ, నాటకరాని పద్మ, ఇందుపూరు రామ మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులకు అన్యాయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఒక వైసీపీ ప్రభుత్వ హ్యాంలో గిరిజనులకు కనీసం ఆధార్ కార్డులు కూడా లేక వారికి రావలసిన సంక్షేమ పథకాలు కూడా లేకుండా పోయాయని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలి పారు. ఆదివారం ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామపం చాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత వైసిపి పాలనలో ప్రతి 50 కుటుంబాలకి ఒక వాలంటీర్ని పెట్టి అర్హులైన పేద గిరిజనులకి కనీసం రేషన్ కార్డు గాని, ఆధార్ కార్డు గాని, ఓటర్ కార్డు గాని ఇచ్చిన దాఖలు లేవ న్నారు అందువల్ల ప్రభుత్వ పథకాలు వారికి అందించిన దాఖలాలు లేవన్నారు.నేడు కూటమిలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గం లో ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రతి గిరిజనుడికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు అందించే విధంగా గిరిజన కాలనీలో పర్యటిచ్చి అడిగి తెలుసుకుని వాళ్ళ సమస్యలని మండల కార్యాలయానికి,స్థానిక శాసనసభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా అడుగులు ముందుకు వేస్తూ పి4 లో భాగంగా పేద గిరిజన బిడ్డలను దత్తత తీసుకునే విధంగా వారిని చదివించే విధంగా నారా చంద్రబాబునాయుడు, తీసుకువచ్చిన ఒక మంచి మహత్తరమైనటువంటి బృహత్తరమైనటువంటి కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కూడా అడుగులు ముందుకు వేయాలని,వేస్తారనికోరుకుంటున్నామన్నారు. మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ప్రతి గ్రామపంచాయతీ లో ప్రతి గిరిజన కుటుంబానికి వెళ్లి కలిసి వాళ్ళ సమస్యలను పరిష్కరించడానికి మేమంతా అడుగులు ముందుకు వేస్తున్నామని తెలియజేస్తున్నా మన్న రు.ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, దగ్గోలు సుమన్, శ్రీను, చిన్న, పసుపులేటి చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

–ముఖ్య అతిథిగా హాజరైన సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామంలో ఆదివారం సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి రెడ్డి పాల్గొనడంతో గ్రామ నాయకులు కలిగి వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు అశోక్, సుమన్ తేజ ఆధ్వర్యంలో మేళ తాళాలు బాణాసంచా తో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శాలువా కప్పి బొకే అందజేసి సత్కరించారు. అనంతరం ఇంటింటా తిరిగి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి వెంటనే అందేట్టుగా కృషి చేయాలని సూచించారు. చెర్లోపల్లి గిరిజన కాలనీలో శిధిలావస్థలో చేరుకున్న ఎస్టీల గృహాలను పరిశీలించి, 30 కుటుంబాలకు ఇల్లు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గత వైసిపి ప్రభుత్వంలో దోచుకున్న వారి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పేదలకు అందుబాటులో ఉండి సేవలందిస్తాం అన్నారు. అంతక ముందు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొన్నూరు అశోక్ దంపతులు రాజగోపాల్ రెడ్డిని పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు, మధు నాయుడు ,కిష్టమ నాయుడు, పద్మనాభరెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజా గౌడ్, నూనె లక్ష్మయ్య, సుధీర్, అమీర్ భాష, అల్లూరు వెంకటరమణయ్య కిరణ్ వినయ్ పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడబిడ్డల భవిష్యత్తుకోసం కృషి- షేక్. అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని జెండావీధిలో గల పీఎన్ఎం మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ కోసం విద్యార్థులు ప్రత్యేక ఆయనపై ఒక పాటరాసి దానితో ఆయనకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గతేడాది అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులను మెమెంటో తో సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నా సొంత బిడ్డలు పలికినట్టు ఇక్కడి విద్యార్థులు స్వాగతం పలికారు అని అన్నారు. మన జీవితకాలంలో మరపురానిధి బాల్యమేనని, ఇక్కడ కల్మషం లేని స్నేహం దొరుకుతుందని అన్నారు. ఈ వయసులో మీరు తీసుకునే చిన్న నిర్ణయం మీ జీవితాన్నే మార్చేస్తుందని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మీ జీవితంలో మీ తల్లిదండ్రులు గురువులే మీకు హీరోలని అన్నారు. ఆడబిడ్డలకు ఉన్నత చదువులు అందించాలన్న ఆలోచనతో కాలేజీని స్థాపించామని మంచి ఫలితాలు సాధించి 150 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 1500 కు పెరిగే విధంగా కష్టపడాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి కాలేజీ మరొకటి లేదని దీనిని ప్రభుత్వం డిజైన్ చేయలేదని ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రయోగాత్మకంగా తీసుకొని తానే స్వయంగా కాలేజీ ను స్థాపించానని అన్నారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, నౌషాద్, జాఫర్, జమీర్, రబ్బానీ, అశ్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం పెంచేందుకే ప్రతిభా పురస్కారాలు ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రతి నిత్యం పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం నగరంలోని పరమేశ్వరీ కల్యాణ మండపంలోఅఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు సహాయ సహకారాలతో 10,ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేతలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం గాండ్ల కులానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లా డుతూ గాండ్ల తెలికుల కులస్థులలో 10,ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి అఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. అవార్డులు అంది స్తూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని ప్రోత్సహిస్తున్న సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రోసు గోపా లయ్య, అనంతరం ఆయన కుమారుడు సుబ్బారావు అసోసియేషన్ తరఫున మంచి సేవలు అందిస్తున్నారని చెప్పారు. తనకు చదువు అంటే ఎంతో ఇష్టమని అందుకే పేద పిల్లలకోసం ప్రత్యేకంగాస్కూల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. గాండ్ల కులస్థుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు, నారా లోకేష్ కట్టుబడి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా గోపా లయ్యతో తనకున్న అనుబంధాన్నిగుర్తు చేసుకున్నారు. వృద్ధాశ్రమంలో తాను చేసిన కార్యక్రమాలను వివరిం చారు. గాండ్ల, తెలికుల కులాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎంఎస్ఎంఈ కింద పరి శ్రమల ఏర్పాటుకు ప్రయ త్నిస్తామన్నారు. తప్పకుండా ప్రభుత్వం తరఫున ఏం చేయ గలమో చేస్తామని స్పష్టం చేశారు.డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్స హించేలా అవార్డులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.కులాన్ని బలోపేతం చేసుకుంటూనేవారికి ప్రోత్సాహకాలు అందజేయడం అభినంద నీయ మన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు మాట్లా డుతూ విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు క్రమం తప్పకుండాపురస్కారాలు అందిస్తున్నా మన్నారు. సుమారు 31 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కా రాలు అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి స్థాయికి రావాలన్నారు.ఈ కార్య క్రమంలో గాండ్ల తెలికులసంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గిద్దలూరు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి తిరుపతిహర గోపాల్,కులసంఘ నాయ కులు, టీడీపీనేతలు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడిహరిరెడ్డి, ముంగమూరు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డిఅరెస్ట్ కక్ష సాధింపు చర్య - ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు చర్య అనినెల్లూరు సిటీ నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి ఎం ఎల్ సి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టులు లేనిలిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేస్తున్నారు. ఇది ఇంకా కొనసాగితేఏమాత్రం సహించబోమన్నారు. ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతామన్నారు. కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి. వ్యక్తులను ముందుగానే టార్గెట్ చేసుకుని లేనిపోని ఆరోపణలతో కొంతమంది వద్ద భయపెట్టి స్టేట్మెంట్లు తీసుకుంటున్నారు. అలా ఇరికించి జైల్లో వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. దానిలో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అవినీతి జరిగిందా లేదా అనేది ప్రజలకు తెలుసు ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు నడిస్తే ఇక అవినీతి ఎక్కడ నుంచి వస్తుంది? ఏమీ లేని కేసులో ఇప్పుడు అందర్నీ అరెస్టులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి భయపెట్టాలని చూస్తున్నారు. నిజాలు నిధానంగానైనా బయటకు రాక మానదు. త్వరలోనే ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-జలదంకి : నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలంకి సంబంధించిన అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం గడ్డం మాల్యాద్రి అధ్యక్షతన సిపిఎం ఆఫీసులో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. తిరుపతిరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు జీవి ప్రసాద్, నెల్లూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ శంకరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల అంశాన్ని మ్యానుఫెస్టోలో పెట్టడం రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి, అగ్రిగోల్డ్ ఆసుల్ని వెరిఫికేషన్ ప్రక్రియని మొదలు పెట్టడం మంచి పరిణామమని అందుకు కూటమి ప్రభుత్వానికి అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేశారు అయితే ఈ సమస్య త్వరగా పరిష్కారం అవ్వాలంటే స్పెషల్ కోర్టు అవసరమని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం తెలియజేసిందన్నారు. గతంలో లాగా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా త్వరలో ఈ సమస్యని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే అసోసియేషన్ గా మరొక ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ దిశగా ప్రభుత్వం అసోసియేషన్ ని నడపొద్దు అని విజ్ఞప్తి చేశారు. తప్పని పరిస్థితుల్లో ఉద్యమం చేయాల్సి వస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి అగ్రిగోల్డ్ బాధితులు అందర్నీ మమేకం చేసుకుని మరో ఉద్యమం చేయడానికి అయినా అసోసియేషన్ వెనుకాడదని తెలియజేశారు.ప్రభుత్వం స్పెషల్ కోర్టును వెంటనే ఏర్పాటు చేయాలని, సిఐడి వారిని ఒక సిట్ గా ఏర్పాటు చేయాలని త్వరగా వేలం వేసి బాధితులకి డబ్బులు చెల్లించడం లేదా బాధితులకు భూములు ఇచ్చి అయినా సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి కోరారు.గతంలో కంపెనీ వేసినటువంటి రియల్ ఎస్టేట్ వెంచర్లు భూములు కొనుక్కొని రిజిస్ట్రేషన్ చేపించుకున్నటువంటి వారిని అటాచ్మెంట్ నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై ప్రభుత్వం త్వరగ ముందుకు రావాలని ఒక కాల పరిమితి లో సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలా కాని పక్షంలో అసోసియేషన్ మరో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు.

ముత్తుకూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-ముత్తుకూరు : 1990-1991 విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే ఉన్నత పాఠశాలలో చదివే సమయంలో తాము చేసిన అల్లరి పనులను కూడా ఒకరికి ఒకరు తెలియజేసుకున్నారు. ఉపాధ్యాయులు చదువుకోలేదన్న ఉద్దేశంతో తమను ఏ విధంగా కొట్టారు తిట్టారనే విషయాలను కూడా చర్చించుకున్నారు. ఇదొక దర్భగ ఈ పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం ముత్తుకూరు మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రసాద్ ను సన్మానించారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: లాయర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని అంకభూపాలాపురం యూనిట్ ఇన్చార్జి, ప్రముఖ సీనియర్ లాయర్ ప్రగడ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని అంక భూపాలాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అంక భూపాలపురం యూనిట్ ఇన్చార్జి, సీనియర్ అడ్వకేట్ ప్రగడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా నాయకులు కార్యకర్తలు కలసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేవిషయం పైమహిళలును అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకం కింద తమ పిల్లలకు డబ్బులు వచ్చాయని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్ర మాలను గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధి దారులకు అన్ని పథకాలు అందేలా చేస్తా మని వారు హామీ ఇచ్చారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంచు శ్రీనివాసులు, యువ నాయ కులు ప్రగడ మోహన్ కుమార్ , ఏఎంసీ చైర్మన్ కె రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రగడ బుజ్జి, మంగమూరి రమణయ్య, చెంచు లక్ష్మయ్య, బింగినేని మాల్యాద్రి, మంగి సురేష్, మంగి మహేంద్ర, మల్లెల డేనియల్, మంగి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని మొబైల్ వ్యాపార రంగంలో ప్రతి మొబైల్ రిటైలర్, విడిభాగాల విక్రేత, దుకాణం ఉన్న మొబైల్ రిపేర్ టెక్నీషియన్ దుకాణం లేని మొబైల్ రిపేర్ టెక్నీషియన్ల సంక్షేమం కోసం పనిచేయాలని కందుకూరు మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సంక్షిప్తంగా పిలుపునిచ్చింది. ఎవరైనా నూతనంగా హోల్సేల్, రిటైల్ రిపేరుకు సంబంధించిన షాపులు పెట్టాలి అని అనుకున్నవారు తప్పనిసరిగా కమిటీ సభ్యుల అనుమతి తీసుకోవాలి.ఒకవేళ కమిటీ సభ్యుల అనుమతి తీసుకోకుండా ఎవరైనా షాపులు పెడితే వారికి హోల్సేల్, రిటైల్ వ్యాపారస్తులు ఎవరు సహకరించారు.వ్యాపార అభివృద్ధి కోసం సభ్యుల మధ్య ఐక్యతను ప్రోత్సహించడానికి అన్ని మొబైల్ విక్రేతలు హోల్‌సేల్ రిటైలర్లు, సాంకేతిక నిపుణులు సంఘం రూపొందిం చిన నియమాలు, నిబంధనలకు కందుకూరు మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 138 ఆఫ్ 2025) కట్టుబడి ఉంటుంది. కందుకూరు మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు. ప్రెసిడెంట్ షేక్ రియాజ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ సలాం, సెక్రటరీ సయ్యద్ సాజిద్, జాయింట్ సెక్రెటరీ చేజర్ల ఓంకారం, ట్రెజరీ రతన్ సోలంకి, మెంబర్స్ షేక్ నజీర్, నున్న కృష్ణ, హైదర్, ఆదిరెడ్డి, నరేష్, ఆయుబ్, సతీష్, చారి, హబీబ్, అలీ,దిలీప్, నరేంద్ర, హిదయత్, మణి, అనిల్, జవీద్, సనా, రబ్బానీ, జై కృష్ణ, సురేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణమ్మ ఉత్తరక్రియలకు పోటెత్తిన అభిమానులు

విశాలాంధ్ర-కావలి : కావలి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్, ప్రముఖ నాయకులు మన్నెమాల సుకుమార్ రెడ్డి మాతృమూర్తి మన్నెమాల అన్నపూర్ణమ్మ ఉత్తరక్రియలకు అభిమానులు శనివారం భారీగా తరలివచ్చారు. ఈనెల 3వ తేదీన మాన్నెమాల అన్నపూర్ణమ్మ స్వర్గస్థులైన విషయం తెలిసిందే. ఈక్రమంలో కావలి పట్టణంలోని టీచర్స్‌కాలనీలో మన్నెమాల సుకుమార్ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన ఉత్తరక్రియలకు కావలి నియోజవకర్గంలోని అన్నీ గ్రామాలతో నుంచి మన్నెమాల సుకుమార్ రెడ్డి అభిమానులు, పరిచయస్థులు, వివిధ పార్టీల నాయకులు భారీగా తరలివచ్చారు. పది వేల మందికి పైగా తరలిరావడంతో టీచర్స్ కాలనీ వద్ద ఉదయం 11 గంటల నుంచే రోడ్డుపై ట్రాఫిక్‌కు కూడా అంతరాయం ఏర్పడింది. గ్రామాల నుంచి వందలాదిగా తరలివచ్చిన అభిమానులు అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉత్తరక్రియలు కార్యక్రమంలో పాల్గొని, అన్నపూర్ణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, మన్నెమాల సుకుమార్ రెడ్డి ని పరామర్శించారు.

గృహాలకు సోలార్ విద్యుత్ ప్రయోజనం

విశాలాంధ్ర-కలువాయి : రానున్న రోజుల్లో బొగ్గు కొరత ఏర్పడి విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉందని సోలార్ విద్యుత్ శాఖ ద్వారా సబ్సిడీతో ఇంటిపై కప్పుపై బిగించుకుంటే కరెంట్ ఇవ్వడంతో పాటు మిగిలిన కరెంట్ విద్యుత్ శాఖకి వినియోగదారులు అమ్మే పరిస్థితి వస్తుందని ఏఈ జై కుమార్ తెలిపారు. బ్యాంక్ ద్వారా సబ్సిడీతో కూడిన లోన్ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. ప్రజలు ముందుకు రావాలని అలాగే సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. అంతేకాక సోమవారం నుండి కలువాయి విద్యుత్ ఆఫీసులో కన్స్యూమర్ కంప్లైంట్ రిజిస్టర్ అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రజలు విద్యుత్ సమస్యలతో ఉంటే ఆఫీస్‌కు వచ్చి ఈస్టర్లు సమస్యలను నమోదు చేస్తే ఆ సమస్యను త్వరగా పరిష్కరించే వీలుగా ఉంటుందని తెలిపారు.

కుల్లూరు రైతు సేవాకేంద్రంలో రైతులకు యూరియా పంపిణి

విశాలాంధ్ర-కలువాయి : మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ కళారాణి ఆదేశాల మేరకు కలువాయి మండలం, కుల్లూరు-1 రైతు సేవా కేంద్రంలో ఆదివారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. రైతులు యూరియాను అధిక మోతాదులో వాడకుండా ఒక ఎకరానికి ఒక దఫా 35 కేజీల చొప్పున మూడు దఫాలుగా వాడాలని సూచించారు. రైతులకు యూరియా కొరత లేదని,యూరియా అవసరమైతే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమం లో కుల్లూరు-1, అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర, రైతులు పాల్గొన్నారు.

దేవర కొలుపుల కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో జరిగిన చల్లా వారి దేవర కొలుపుల కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రకాశం జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు భోగినేని వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, చల్లా హరిబాబు రాయపాటి శ్రీనివాసరావు, పచ్చవ తిరుపతి స్వామి, చల్లా మోహన్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ముసుకూరు సొంత నిధులతో పాచి తొలగింపు

విశాలాంధ్ర-ముత్తుకూరు : పంటపాలెం సాగర్ రెడ్డి సంఘం అధ్యక్షులు మురళీధర్ రెడ్డి తన సొంత నిధులతో వల్లూరు కాలువలు సాగునీటికి అడ్డంగా మారిన తీగపాచి, గుర్రపు డెక్కలను తన సొంత నిధులతో తొలగించడం జరిగిందని ఆయన ఆదివారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈదుల వారి పాలెం నుండి వల్లూరు చెరువుకు, పంటపాలెం చెరువుకు సాగునీరు అందించే సాగునీటి కాలువలను తీగపాచి, గుర్రపు డెక్క పేరుకుపోవడంతో సాగునీరు కాలువలకు వదిలినప్పుడు పాడుదలకు అడ్డంకిగా మారిన తీగపాచి గుర్రపు డెక్కల కారణంగా సాగునీరు కాలువలు పై పొంగి పొర్లుతూ చుట్టుపక్కల పంట భూములకు ఆటకం కలిగిస్తూ వస్తుందన్నారు. దీంతో కాలువ కు ఇరువైపులా రైతులు తమ పంట పొలాలకు అనవసరంగా నీరు కాలువలు పొంగి రావడం వల్ల తమకు ఇబ్బందికరంగా మారిందని కావున కాలువలలో సాగునీటిని నిలిపివేయాలని పలువురు రైతులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని రావడంతో ప్రస్తుతం వాటిని తొలగించేందుకు అవసరమైన నిధులు లేవని చెప్పడంతో రైతులకు ఇబ్బంది లేకుండా తన సొంత నిధులతో కొందరు కూలీలను ఏర్పాటు చేసి ఈగపాచిని, గుర్రపు డెక్కన్ తొలగిస్తున్నామని అందువల్ల సాగునీరు నేరుగా చెరువులకు వెళ్లే అవకాశం ఏర్పడిందని ఆయన తెలిపారు. తమ సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు పడాల నర్సారెడ్డి, డైరెక్టర్ లు దువ్వూరు శ్రీధర్ రెడ్డి, దొడ్ల వేణు, పల్లికొండ సీనయ్య ల సమన్వయతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలిపారు. అలాగే వల్లూరు సప్లై ఛానల్ దగ్గర సోలార్ సిసి కెమెరాలు కూడా తాను తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తూముల దగ్గర మూడు కాలువలు ఉన్నాయని ఏ తూముకు ఎంత మేరకు నీరు వెళ్లాలి అనేది కూడా సీసీ కెమెరాలు రికార్డు అవుతుందన్నారు. ఎవరైనా తూములను ఎత్తడం అనవసరంగా చేస్తే తమకు ఎవరు చేశారనిది కూడా తెలియజేసిపోతుందని ఆయన తెలిపారు.

వృద్ధులను గౌరంగా, ప్రేమగా చూడాలి

విశాలాంధ్ర-కావలి: డి.ఆర్ విశ్వోదయ సేవాసమితి విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్ పేరు మీద 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకులు,రొక్కం అరవై రూపాయలు పంపిణి చేశారు.ఈసందర్భంగా సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ డి.ఆర్ గొప్ప మానవతావాది అని, విద్యాదాత అని, సమాజానికి చేసిన సేవలు అమూల్యమని అన్నారు. వృద్ధులను ప్రతిఒక్కరూ గౌరంగా, ప్రేమగా చూడాలన్నారు.ఈకార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, జె.బి సెల్ఫ్ ఫైనాస్ డైరెక్టర్ మాలియాద్రి, సభ్యులు నల్లూరు రామకృష్ణ,సతీష్ సింగ్ పాల్గొన్నారు.

స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో..

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయాలి :ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మైపాడు గెట్ సెంటర్‌లో ప్రభుత్వం నిర్మిస్తున్న స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని వైసీపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆనంద్‌ను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోతే.. జాఫర్ సాహెబ్ కెనాల్లోజల కాలుష్యం పెరిగిపోయికాలువ పూడిపోయే ప్రమదం ఉందని కలెక్టర్‌కు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈరోజు జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద నిర్మిస్తున్న స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులును కలెక్టర్‌కు అందజేయడం జరిగిందన్నారు. స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్టు ద్వారా పేద ప్రజలకు షాపులు కేటాయించేందుకు తీసుకున్న నిర్ణయానికి తాము వ్యతిరేకం కాదన్నారు.స్ట్రీట్ పెండింగ్ ప్రాజెక్టు విషయంలో నెలకొన్నప్రజా ఇబ్బందుల పట్ల వైసీపీ తప్పక పోరాటం చేస్తుందన్నారు.గత వైసిపి ప్రభుత్వం లోజాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద ఉన్న పేదల ఇళ్ళను మంచి ఉద్దేశంతో అక్కడి నుంచి ఖాళీ చేయించి ఆ ప్రాంతంలో 100 అడుగుల రోడ్డు కెనాల్ రివిట్మెంట్ వాల్ నిర్మాణం పూర్తి చేసి వాకింగ్ ట్రాక్ బ్యూటిఫికేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తే టీడీపీ వాటన్నింటినీ మరుగున పడేసిందన్నారు.ఈరోజు జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద నిర్మిస్తున్న స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్ట్ ద్వారాట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కావడమే కాకుండారహదారులు కూడా ఆక్రమణ గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 షాపులు ఒకే దగ్గర ఏర్పాటు చేస్తే.. అందులో నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ వలనజాఫర్ సాహెబ్ కెనాల్ పూర్తిగాకాలుష్యమయంగా మారి అంటువ్యాధులు ప్రభలే అవ కాశం ఉందన్నారు.అలాగే షాపుల నుంచి వచ్చే వ్యర్థాల ద్వారా కాలువ పూడిపోయి.కాలువ పక్కన ఇల్లు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. 43 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తున్న ఈ కెనాల్లో నీళ్లు నిలిచి పోయి కాలువ పరిస్థితి దుర్భరంగా మారే ప్రమా దం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం అనాలోచితమైన నిర్ణయమన్నారు. స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ఎన్జిటీ ఇచ్చిన ఆదేశాలను కలెక్టర్‌కు వివ రించగా కలెక్టర్ స్పందించి ఎన్జీటీ. ఆదే శాలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటా మని తెలియజేశారన్నారు. అలాగే విద్య, వైద్య రంగాలకు సంబంధించి కొన్ని ప్రధానమైన సమస్యలను కూడా వివరిం చినట్లు తెలిపారు. వాటిని కూడా కలెక్టర్ తప్పకపరిశీలించి తగుచర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారని తెలిపారు.

కామాక్షమ్మకు ఆషాడమాస సారె సమర్పించిన వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జొన్నవాడలో వెలిసిన శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతి రెడ్డి దంపతులు ఆషాడ మాస సారె సమర్పించారు. ఆదివారం అమ్మవారి ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సారెను తలపై మోసు కుంటూ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా శాకంబరీ అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు వేదాశీర్వాదాలు అందుకుని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ విషయంగా రైతులతో ఆర్డీఓ అనూష భేటీ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలం నుండి శ్రీ సిటీ వరకు వేస్తున్న పైప్ లైన్‌కు సంబంధించి మండలంలోని వీరాయ పాలెం, గిలకపాడు గ్రామాల రైతులతో నెల్లూరు ఆర్డీవో నాగ సంతోషిణి అనూష బేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో వీరాయ పాలెం నుండి ఇద్దరు రైతులు, గిలకపాడు గ్రామం నుండి 13 మం ది రైతుల వద్ద నుండి ఆధార్ కార్డు వివరాలు, అడంగల్ వివరాలు, అభ్యంతరాలు తీసుకోవడం జరిగిం దన్నారు. రైతుల దగ్గర నుండి వచ్చిన అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ పైప్ లైన్ కాంట్రాక్టర్ అధికారులు, రైతులతో సమన్వయ చర్చా కార్యక్రమం మరొక సారి జరుపుతామని తెలిపారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇప్పుడు కూడా ఇక్కడి రైతులు అభివృద్ధికి సహకారం అందిస్తూ వారి వారి సమస్యలు తెలుపగా, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ డిటి రవీంద్రా, తహశీల్దార్ లక్ష్మి నరసింహం,ఆర్ఐ రవితేజ, సర్వే యర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్లో విద్యార్థుల కుమ్ములాట..అందుబాటులో లేని వార్డెన్

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం రాత్రి కరెంటు పోవడంతో పదో తరగతి విద్యార్థులు 6, 7, తరగతుల విద్యార్థులు గొడవపడినన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .అయితే హాస్టల్లో ఉండాల్సిన వార్డెన్ కానీ, వాచ్ మెన్ కానీ హాస్టల్ లో లేకపోవడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తుంది. శనివారం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజేయగా తల్లిదండ్రులు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం దగ్గరికి వచ్చి జరిగిన సంఘటనను తెలియజేశారు.పిల్లలను ఇంటికి తీసుకుపోతామని హాస్టల్ లో ఉంచమని తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా చూస్తామని ఆయన హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సమ్మతించారు. స్థానికంగా ఉండాల్సిన వార్డెన్ విధుల్లో నిర్లక్షం వహించడం పట్ల ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టి నిర్లక్ష్యంగా ఉన్న వారి పై చర్యలు తీసుకోవాలని హాస్టల్ విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

కందుకూరు అభివృద్ధికి సేవకుడిగా పని చేస్తా

సుపరిపాలన తొలిఅడుగులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉద్ఘాటన

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తను ఒక సేవకుడిగా పని చేస్తానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కందుకూరులోని 27వ వార్డు విప్పగుంట రోడ్డులోని వినాయక స్వామి విగ్రహం వద్ద సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వార్డు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకోవటానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు.ప్రతి ఇంట్లో చదువుకునే పిల్లలకు తల్లికి వందనం పథకం వచ్చిందా లేదా, పెన్షన్ వస్తుంటే ఎంత వస్తుంది ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు.కందుకూరు ప్రజలు పనిచేసే వారికే పట్టం కట్టారని ఇవాళ మంచి ఫలితాలు చూస్తున్నారని రాబోయే రోజుల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణంలో రోడ్లు వెడల్పు డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పట్టణ రూపురేఖలు మారబోతున్నాయని తెలియజేశారు.వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చినచో వాటి పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని వార్డు ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా పోయిందని రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే జే టాక్స్ కట్టలేక పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లి పోయాయని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు శివ సూర్య, పార్టీ నాయకులు ఉన్నం వీరస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, తలమంచి బ్రహ్మయ్య, సవిడిబోయిన కృష్ణ, కొత్తకోట మహేష్, కొత్తకోట మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, తన్నీరు సుధాకర్, పాకల మాల్యాద్రి, గొట్టిపాటి రోశయ్య, మేడ మల్లికార్జున, దామా రాంబాబు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, రూబీ ఘట్టమనేని సుబ్బారావు, , పీలా శ్రీను, పొన్నగంటి వెంకటరావు, షేక్ రూబీ, ముప్పవరపు వేణు, పరిశుద్ధరావు ,యర్రా ముసలయ్య, గుమ్మ శివ, తిరువల్లూరి హరి, దాసరి ప్రమోద్, సుదర్శి శ్యామ్, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.